# ఘంధరాయణం

రచన :
శ్రీ ఐతా చంద్రయ్య.

(గత సంచిక తరువాయి)

భుజంగరావు ముఖం చూశారు మానేజర్ గారు, మత్రుతికేం సమాధానం చెప్పాలని? "ఈ రోజుకు వాళ్ళకు వెళ్ళమనండి సార్...మీ ఆనందానికి అడ్డు వస్తున్నందుకు క్షమించాలి..." ఇప్పుడు మాట్లాడి తీరాల్సిందేనన్న ధోరణిలో సలహాయిచ్చాడు బుజంగరావు వినయవిధేయతల్ని ఒలకబోస్తూ.

ఇంటిలోకెళ్ళి పెళ్ళాం పిల్లల్ని సినిమాకి పంపించి వచ్చి "ఇప్పుడు చెప్పండి..." అంటూ కూర్చున్నారు.

"ఏంలేదండి...మన డిప్యూటి మానేజర్ గారి వ్యవహారం రానురాను మితిమీరుతుందండి" అంటూ ప్రారంభించాడు బుజంగరావు పేటెంట్ దోస్తు కాళిందిరావు.

"అవ్వే...అంటే...మీరేమంటున్నారు?" సరిగా అర్థంకాక తిరిగి ప్రశ్నించారు. "అదేనండి...ప్రతి పనిలో మన డిప్యూటి మానేజర్ గారు మమ్మల్ని ఏమీ చేయకుండా చేస్తున్నారు...కాని మిమ్మల్నైనా కన్సల్ట్ చేయకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్న సంగతి మీకు కూడా తెలుసుకదా!" తిరిగి ఎక్స్‌ప్లేన్ చేశాడు కాళిందిరావు.

"కాదేమంది?... హెడ్డాఫీసువాళ్ళు ఆయనను ఇండిపెండెంటుగా వ్యవహరించుకోవచ్చని ఒప్పజెప్పిన తర్వాతనే ఆయనే డీల్ చేస్తున్నారు. అది మనకు కొంచెం కష్టమనిపించినా...ఓర్చుకోనక తప్పదుగదా" అన్నారు మానేజర్ గారు. సమ్మె సంగతి కాదని రూఢి చేశారు.

"అయితే...ఈ మార్పులు, చేర్పులు...మిమ్మల్ని కూడా లెక్కచేయకపోవడం...మీ కళ్ళుగప్పి, మీ సంతకాల తోనే కాంట్రాక్టులు హెడ్డాఫీసుకు రెకమెండు చేయడం ఇదంతా తన ఇండిపెండెంట్ డ్యూటీగదాని..."కాకర కాయల గుమాస్తాలతో లాలాచిపడి తన ఇష్టమొచ్చినట్లు తెలివిగా మార్చడం...ఇదంతా మీకు న్యాయమనిపిస్తే మాకేమీ అభ్యంతరం లేదుసార్" విషయాలన్నీ వివరించాడు బుజంగరావు.

"ఆయన మితిమీరుతున్నాడన్నమాట" అసలు సంగతి అర్థమైనట్లుగా త్రేన్పు కుర్చీలో వాలిపోయారు మానేజర్ గారు.

అంతలోకే అందుకున్నాడు ఛోటా కంట్రాక్టరు కేశవరావు. "అన్న మాటేమిటి సార్! ఆఫీసులో మీ పప్పులేమీ ఉడకడం లేదని, మీ కలంలోని కరకుదనం మాయమైందనీ...అసలు మీరే నామమాత్రమని, పనంతా డెప్యూటి మానేజర్ గారిదేనని...నలుగురు నాల్గు రకాలు అనుకుంటూంటె వినలేక పోతున్నాంసార్."

"ఇంకా మీరిలాగే ఊరుకుంటే లాభంలేదు సార్. ఐనా...ఇదంతా మాకెందుకులెండి వెళ్ళొస్తాం" అని చేతులు జోడించాడు బుజంగరావు. "నిజమే...ఊరుకుంటే లాభంలేదు సరే...మీరు వెళ్ళిరండి...గుడ్ నైట్" అని వాచీ చూచుకున్నారు. సినిమా విడిచే సమయం దగ్గరబడింది. భృకుటిపై చెమట చిందులు వేస్తుంది. ఏదైనా పరిష్కారం ఆలోచించాలి అనే ఆలోచనలో కూర్చుండి పోయారు. "ఏమండీ అలా ఉన్నారు" అన్న భార్య ప్రశ్నతో ఇహలోకంలోకి వచ్చి పడ్డారు.

* * *

ఎంక్వాయిరీ ఆఫీసర్ గారి రిపోర్టు ఆధారంగా హెడ్డాఫీసు చర్య తీసుకుంది. ఆఫీసు డిసిప్లిన్‌ను కాపాడ వలసిన ఆఫీసర్లు మానేజరు, డిప్యూటి మానేజరుగారలే! అదీ ఆఫీసులోనే కీచులాడటం సహించరానిదీ ఎమర్జెన్సీలో. ఇద్దరిలో ఎవరొక్కరు ఓర్పువహించినా ఇంత పనీ జరిగేదికాదు. అందుకే ఇద్దర్నీ కంపల్సరీ రిటైర్ చేయించారు.

ఆఫీసులో సీనియరు మోస్ట్ యు.డి.సి. సుందరం మానేజరు హోదాలో నెక్ట్స సీనియర్ మోస్ట్ యు.డి.సి. భుజంగరావు డెప్యూటి మానేజర్ హోదాలో దర్శనమిచ్చారు. సీనియర్ గుమాస్తాలు రాజశేఖరం కాళింది రావులు యు.డి.సీ.లుగా ప్రమోట్ చేయబడ్డారు. ఆ తర్వాత...మానేజర్ సుందరం బుజంగరావు సలహాతో రాజేశ్వర్ గారి కూతుర్నూ, కేశవరావంగారి కుమా




# నిర్లక్ష్యం

★

రచన :
ఎర్రోజు సత్యం.

పాఠశాల తనిఖీ చేయడానికి వచ్చిన అధికారి ఉపాధ్యాయులు పిల్లలచే హోమ్ వర్క్ చేయిస్తున్నారా లేదా అని విద్యార్థుల కాపీలను పరీక్షించారు.

ఆరవ తరగతి తెలుగు కాపీలను తీసుకొని తెలుగు మాస్టర్ ఇచ్చిన సూచనలను గమనించారు. కుదిరించి వ్రాయుము. తప్పులు వ్రాయకుము అని తెలుగు మాస్టరిచ్చిన సూచనల్లోని తప్పుల్ని గమనించిన పై అధికారిగారు మాస్టర్ గారిని పిలిచి "ఏమండీ మాస్టర్ గారూ! మీరు విద్యార్థుల కాపీలను జాగ్రత్తగా చూస్తున్నారా?" అని ప్రశ్నించారు.

"చాలా శ్రద్ధతో చూస్తున్నానండీ వారు వ్రాసిన తప్పులను చూపుతూ అలా వ్రాయకూడదని తగిన సూచనలు ఇస్తున్నాను" అన్నారు మాస్టర్ గారు స్వేదబిందువులను హుందాగా సవరించుకొంటూ.

"ఏమేమి సూచనలిస్తున్నారో చెప్పండి" అని అడిగారు అధికారిగారు.

"తప్పులు వ్రాయకుము" అని, కుదిరించి వ్రాయుము అని, శ్రద్ధ వహించాలి అని ఇంకా మంచి మంచి సూచనలిస్తున్నానండీ" అన్నారు మాస్టర్ గారు హుశారుగ.

"మీరిచ్చిన ఈ సూచనల్ని ఒకసారి శ్రద్ధగా గమనించి చదవండి" అంటూ ఒక కాపిని అందించారు మాస్టర్ గారికి అధికారి గారు. మాస్టగారు తానిచ్చిన సూచనల్ని చదువసాగారు. కుదిరించి వ్రాయుము తప్పులు వ్రాయకుము. తానిచ్చిన సూచనల్లోని తప్పుల్ని గ్రహించారు మాస్టర్ గారు. సిగ్గుతో కృంగిపోతూ తొందరగా వ్రాయడంవలన అలా యకు కొమ్ము ఇవ్వడం వాకు క్రావడి ఇవ్వడం మరిచి పోయానని క్షమించమని వేడుకున్నారు.

"చూడండి మాస్టర్ గారు ఇకముందు ఇలా నిర్లక్ష్యం చేయకుండా కాపీలను తగిన శ్రద్ధతో కరెక్షన్ చేస్తూ పిల్లల తప్పుల్ని సరిదిద్దండి మీ తప్పుల్ని దిద్దుకోండి" అన్నారు హెచ్చరిస్తూ.

ఆనాటి నుండి మాస్టర్ గారు నిర్లక్ష్యంతో కాపీలను చూడకుండా తగిన శ్రద్ధవహించి చూస్తూ విద్యార్థుల తప్పుల్ని సవరిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు.



---

దన్ని, గుమాస్తాలుగా అపాయింట్ చేశారు.

ఆరోజే సాయంకాలం...కొత్త పదవుల్ని అలంకరించిన వారంతా తాము కష్టపడి సాధించిన ఘన విజయానికి చిహ్నంగా ఒక పార్టీ అరేంజ్ చేసుకున్నారు, తమ ప్లాన్ సక్సెస్ కావడానికి ఎవరెవరెలా ఆక్ట్ చేసింది...సరదాగా కబుర్లుగా చెప్పుకుంటూ పార్టీలో మునిగి తేలుతున్నారు. కంపల్సరీగా రిటైర్డ్ పార్టీలో అతిథులుగా వచ్చిన మాజీ మానేజరు, డిప్యూటీ మానేజరు గార్లకు ఏవిధంగా ఏద్యాలో అర్థంగాక తికమక అయ్యారు.